అకాల వర్షం.. తడిసిన ధాన్యం

రోడ్డు పక్కకు కొట్టుకపోయిన ధాన్యం

తడిసిన ధాన్యాన్ని చూపిస్తున్న రైతు

గజ్వేల్, మే 15 : అకాల వర్షానికి రోడ్డ పై అరబెట్టిన ధాన్యం తడిసింది. గురువారం తెల్లవారు జామున కురిసిన వర్షానికి ధాన్యం తడిసి ముద్దయ్యింది. ఒక్కసారిగా వర్షం రావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మూర్రాజ్‌పల్లి రింగ్‌రోడ్డుపై అరబెట్టిన ధాన్యం పూర్తిగా తడిసి రోడ్డు పక్కకు కొట్టుకపోయింది. వర్షానికి ధాన్యాన్ని కాపాడుకొలేక రైతులు వర్షంలోనే తడుస్తు ఉండిపోయారు.

కొమురవెల్లి మల్లన్న ఆలయ హుండీ లెక్కింపు

చేర్యాల, మే 15 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి హుండీలను గురువారం ఆలయంలో లెక్కింపు జరిపారు. 48 రోజుల్లో స్వామి వారి హుండీ రూ.90,09,170 లభించింది. ఆలయ హుండీలను మహా మండపంలో ఆలయ ఈవో అన్నపూర్ణ ఆధ్వర్యంలో మెదక్ ఉమ్మడి జిల్లా దేవాదాయ శాఖ కార్యాలయ ఇన్‌స్పెక్టర్ విజయలక్ష్మి పర్యవేక్షణలో కొమురవెల్లి ఎస్సై రాజు బందోబస్తు మధ్య లెక్కించారు. లెక్కింపులో రూ. 90,09,170 నగదుతో పాటు, 96 గ్రాముల మిశ్రమ బంగారం, 9కిలోల 50 గ్రాముల మిశ్రమ వెండి, 14 క్వింటాళ్ల బియ్యం, 22 నోట్లు ఇతర దేశాల కరెన్సీ లభించింది. ఈవో మాట్లాడుతూ ఆలయంలోని 24 హుండీల ద్వారా లభించిన నగదును స్థానిక ఎస్‌బీఐలో జమ చేశామన్నారు. కార్యక్రమం లో ఆలయ ఏఈవో బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీరాములు, సురేందర్, ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, పాలక మండలి సభ్యులు కొప్పురపు జయప్రకాశ్ రెడ్డి, లింగంపల్లి శ్రీనివాస్, కాయి తా మోహన్‌రెడ్డి, వలాద్రి అంజిరెడ్డి, అర్చకులు, ఆలయ సిబ్బంది, ఒగ్గు పూజారులు, తాత్కాలిక సిబ్బంది, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

బస్వాపూర్‌లో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కృష్ణమాదిగ

ములుగు, మే 15 : అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ యువత సన్మార్గంలో నడవాలని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ములుగు మండల పరిధిలోని బస్వాపూర్‌లో గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆయన అడుగు జాడల్లో నేటి యువత నడిచినప్పుడే అంబేద్కర్‌కు నిజమైన గౌరవం చెందుతుందని యువతకు సూచించారు. ఎమ్మార్పీఎస్ మండల జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగ మహేశ్, మండలాధ్యక్షుడు ఆదాసు మహేశ్, ఎమ్మార్పీస్ నాయకులు, దళిత సంఘాల నేతలు ఉన్నారు.

సలాఖపూర్‌లో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంద కృష్ణమాదిగ

మద్దూరు(ధూళిమిట్ట), మే15 : మద్దూరు మండలంలోని సలాఖపూర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో గురువారం రాత్రి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టరర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకు మంద కృష్ణమాదిగ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ పోరాటాల ఫలితంగానే దేశంలోని పలు రాష్ట్రాలలో ఎస్సీ వర్గీకరణ అమలవుతుందన్నారు. అనంతరం మంద కృష్ణమాదిగను గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు పసునూరి రవీందర్, సురేపల్లి సుజాత, ఏఎంసీ వైస్‌చైర్మన్ జీవన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వంగ భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఇర్రి రాజేశ్వర్‌రెడ్డి, సీపీఎం జిల్లా నాయకుడు ఆలేటి యాదగిరి, ఎమ్మార్పీఎస్ నాయకులు మల్లిగారి యాదయ్య, సుందరగిరి భాస్కర్, గడిపె అనిల్‌కుమార్, కళాకారులు పిన్నింటి రత్నం, పిన్నింటి దాసు, అంబేద్కర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న ఆర్‌అండ్‌ఆర్ కాలనీ వేములఘాట్ గ్రామస్తులు

గజ్వేల్, మే 15 : మల్లన్నసాగర్ ముంపు గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, అధికారులు చొరవ తీసుకొని త్వరగా సమస్యలను పరిష్కారించాలని వేములఘాట్ బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పల్లి పాటి కనకయ్య, గ్రామస్తులు భిక్షపతి, పురుషోత్తంరెడ్డి, మాల్‌పటేల్, జహంగీర్, నర్సింహులు, బాల్‌కిషన్ కోరారు. ఈ సందర్భంగా గురువారం గ్రామంలో స్థానిక విలేకర్లతో వారు మాట్లాడారు. తొగుట మండలం నుంచి ఐదు గ్రామాలను తొలిగించిన అధికారులు తమకు ఎక్కడ అడ్రస్ చెప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గజ్వేల్‌లో మున్సిపల్ కమిషనర్‌ను కలిస్తే తమకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదనే సమాధానం చెప్పారన్నారు. తొగుట మండలం నుంచి తమ గ్రామాలను తొలిగించిన అధికారులు మున్సిపల్‌లో కలపకపోవడంతో తమ అడ్రస్‌లు ప్రశ్నార్థకంగా మారాయన్నారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన పంచాయతీ కార్యదర్శులను వేరే గ్రామాలకు బదిలీ చేశారని, తమకు అధికారులతో సంబంధాలు లేకుండా చేశారన్నారు. తమకు రావాల్సిన ప్యాకెజీలు, ప్లాట్లను ఇవ్వడంతో పాటు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే అధికారులు పరిష్కారించాలన్నారు.

ఐదు నెలలుగా జీతాలు రాలేదు..

ఐదు నెలలుగా ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోని పంచాయతీ కార్మికుల జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నామని పంచాయతీ కార్మికులు రాజయ్య, దేవి నర్సింహులు, గంగవ్వ, గౌరి నర్సింహులు ఆవేదన వ్యక్తం చేశారు. తము రావాల్సిన జీతాలు ఇప్పించాలని కలెక్టర్‌ను కలిస్తే జిల్లా మంత్రి సంతకం చేస్తేనే జీతాలు వస్తాయన్నారు. కుటుంబ భారాన్ని మోయలేకపోతున్నమని రోజులు గడవడం ఇబ్బందికరంగా మారుతుందన్నారు. వెంటనే మంత్రి జోక్యం చేసుకొని తమకు జీతాలు వచ్చేలా చూడాలని కోరారు.

ఆరోగ్య కేంద్రాన్ని అందుబాటులోకి తేవాలి

మంత్రి ప్రారంభించినా ఉపయోగంలోకి రాని అల్వాల ఆరోగ్య ఉప కేంద్రం

అల్వాలలో ఆరోగ్య ఉప కేంద్రం

మిరుదొడ్డి, మే 15 : బీఆర్ఎస్ హయాంలో గ్రామాల్లో సకల వసతులతో నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రాలు ప్రారంభానికి నోచుకోవడం లేదు. మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సుమారు రూ.18 లక్షల నిధులతో నూతనంగా ఆరోగ్య ఉప కేంద్రాన్ని నిర్మించింది. దీంతో గ్రామంలోని ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టగానే మంత్రి కొండా సురేఖ అల్వాలలో ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించింది. కానీ నేటికి ఆ ఆరోగ్య కేంద్రం ప్రజలకు ఉపయోగంలోని రాక వెలవెల పోవడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇబ్బందులు పడుతున్న రోగులు

నేడు గ్రామంలోని చిన్న రూమ్‌లో కొనసాగుతున్న ఆరోగ్య ఉప కేంద్రంతో వైద్య సిబ్బంది, రోగులు తీవ్రమైన ఇబ్బందులను అనుభవిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం, వైద్యాధికారులు స్పందించి అల్వాలోని నూతన ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఉపయోగంలోకి తీసుకవచ్చి రోగులకు సరైన వైద్య సేవలు అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రారంభాలే ? కానీ ఉపయోగం లేదు ..

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన వాటిని ప్రారంభించింది కానీ, నేటికి అవి ఉపయోగంలోకి రాక ప్రజలు తీవ్ర కష్టాలు పడుతున్నారు. మంత్రి కొండా సురేఖ అల్వాలలో ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించి 17 నెలలు గడుస్తున్నా నేటికి అందుబాటులోకి తేలేదు. దీంతో సరైన వతులు లేని భవనంలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రంలో రోగులు, వైద్యులు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే ఆరోగ్య ఉప కేంద్రన్ని ఉపయోగంలోకి తీసుకురావాలి.

-పోలీస్ రాజులు (అల్వాల ఎంపీటీసీ), మిరుదొడ్డి వైస్ ఎంపీపీ

చెరువు కట్టపై గ్యాంగ్ వార్ ?

బాలిక సోదరుడిపై బ్లేడ్‌తో దాడి

చేర్యాల, మే 15 : పట్టణంలోని పెద్ద చెరువు కట్టపై గ్యాంగ్ వార్ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మైనర్ బాలికను పట్టణానికి చెందిన ఓ యువకుడు ఫోన్‌లో కొన్ని నెలలుగా వేధిస్తున్నాడు. దీంతో బాలిక అన్నయ్యతో పాటు పలువురు స్నేహితులు సదరు యువకుడికి ఫోన్ చేసి వేధించడం మానుకోవాలని హెచ్చరించారు. లేని పక్షం లో తాము చట్టపరంగా వెళ్తామని చెప్పారు. సదరు యువకుడి స్నేహితుడు బాలిక అన్నయ్యకు ఫోన్ చేసి ఈ నెల 12న చెరువు కట్టపైకి రావాలని, అక్కడ మాట్లాడుకుందామని పిలిచాడు. దీంతో బాలిక అన్నయ్య కొందరు యువకులతో కలిసి అక్కడికి వెళ్లాడు. అప్పటికే యువకుడు తన స్నేహితులతో అక్కడ వేచి ఉన్నాడు. ఫోన్లో వేధింపుల విషయం ఇరువర్గాల మధ్య చర్చ జరుగుతున్న క్రమం లో ఒక్కసారిగా దాడికి దారితీసింది. ఆ సమయంలో బాలికను వేధిస్తున్న యువకుడు తన వెంట తెచ్చుకున్న బ్లేడ్‌తో బాలిక అన్నయ్యపై దాడికి దిగాడు. దీంతో ఆయన భుజానికి, మరికొన్ని చోట్ల తీవ్ర గాయాలయ్యా యి. ఈ సమయంలో ఇరువర్గాలు గ్యాంగ్‌వార్‌కు దిగారు. తీవ్రంగా గాయపడ్డ బాలిక సోదరుడిని చేర్యాల సర్కారు దవాఖానకు తరలించారు. అనంతరం ఇరువర్గాలు పోలీసులను ఆశ్రయించడంతో పోలీస్ అధికారులు బాలిక విషయాన్ని గోప్యంగా విచారణ చేస్తున్నారు. ఈ విషయంలో ఎస్సై నిరేశ్‌ను ఫోన్‌లో వివరణ కోరగా ఘటనకు పాల్పడిన ఇరువర్గాలకు చెందిన 10 మందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మెప్మాలో అవినీతిపై విచారణ

మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడుతున్న అధికారిణి జయశ్రీ

గజ్వేల్, మే 15 : మున్సిపల్ పరిధిలోని మహిళా సంఘాల సభ్యులను మోసం చేసి డబ్బులు డ్రా చేసుకున్న సంఘటనపై విచారణ చేపట్టారు. మహిళ సంఘాల సభ్యులు సీవో సరిత, ఆర్పీ కృష్ణలీల, మహిళ సంఘం అధ్యక్షురాలు మంజులపై జిల్లా అధికారులకు ఇచ్చిన ఫిర్యాదుతో గురువారం మున్సిపల్ కార్యాలయంలో విచారణాధికారిని, జిల్లా అడిట్ అధికారిణి జయశ్రీ, మెప్మా పీడీ హనుమంతరెడ్డి, మున్సిపల్ కమిషనర్ నర్సయ్య విచారించారు. మహిళ సంఘం సభ్యులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఐదు రోజుల్లో విచారణ పూర్తి చేసి నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని తెలిపారు.

గురుకులాల్లో నాణ్యమైన విద్య

కలెక్టర్ మనుచౌదరి

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

సిద్దిపేట, మే 15 : గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన ఉచిత విద్య అందుతుందని కలెక్టర్ మనుచౌదరి అన్నారు. గురువారం సమీకృత కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ చాంబర్‌లో మైనార్టీ గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశం కోసం కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల కాస్మోటిక్ చార్జీలు పెంచిదని, మైనార్టీ గురుకులాల్లో 2025-2026 సంవత్సరానికి గాను 5వ తరగతిలో అడ్మిషన్ పొందవలసిందిగా ఈ అవకాశాన్ని మైనార్టీ విద్యార్థులు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎల్‌సీ సుధారాణి, సిద్దిపేట జిల్లాలోని మైనార్టీ పాఠశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

సిద్దిపేట, మే 15 : ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై డీఐవో రవీందర్‌రెడ్డితో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ మాట్లాడారు. పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల వారు సమన్వయంతో పని చేయాలన్నారు. 27 పరీక్షా కేంద్రాల్లో అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 22 నుంచి 29 తేదీ వరకు రెండు సెషన్లలో నిర్వహిస్తున్నందున అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, పోలీస్, విద్యుత్, రవాణా, వైద్య ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

అందుబాటులో ఉండని వ్యవసాయాధికారులు

దౌల్తాబాద్ మండల కేంద్రంలో రైతు వేదిక కార్యాలయం

- సెలవులో వెళ్లిన మండల వ్యవసాయాధికారి
- ఏఈవోలపై అదనపు పని భారం
- రైతులకు తప్పని ఇబ్బందులు
- వ్యవసాయధికారుల పర్యవేక్షణ లోపం

రాయపోల్,మే 15 : దౌల్తాబాద్ మండలంలో వ్యవసాధికారులు అందుబాటులో ఉండకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి నిత్యం వారికి అందుబాటులో ఉండాల్సిన వ్యవసాయధికారులు ఎప్పుడు వాస్తున్నారో.. ఎప్పుడు పోతున్నారో తెలియని పరిస్థితి నేలకొందని రైతులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యవసాధికారి 15 రోజులుగా సేలవులో వెళ్లినప్పటికీ కనీసం ఇన్‌చార్జి వ్యవసాధికారిని కుడా నిచమించలేదు. దీంతో మండల ఏఈవోలపై మరింత భారం ఏర్పడింది. క్లస్టర్ల వారీగా ఏఈవోలు గ్రామాల్లో పర్యటిస్తు రైతుల నుంచి సమాచారం తీసుకుంటున్నారు. కొంతమంది ఏఈవోలు మాత్రం సమాయపాలన పాటించడంలేదు. మండలంలో పైస్థాయి అధికారి లేకపోవడంతో కింది స్థాయి సిబ్బంది కుడా పర్యవేక్షణలోపం కొట్టచ్చినట్లు కనిపిస్తుంది. ఏఈవో, ఏఈవోల మధ్య సమన్వయం లేక పోవడంతో రైతులకు శాపంగా మారింది. అసలే అకాల వర్షలతో రైతులు తల్లడిలుతుంటే మండల అధికారి సెలవులో వెళ్లడంతో పాటు ఇన్‌చార్జిగా ఏవోను నియమించడంలో పైస్థాయి అధికారులు పూర్తిగా విఫలం చెందారని రైతులు వాపోతున్నారు. యాసంగి పంట సాగు పర్తవుతున్న సందర్భంగా వానకాలం పంటల సాగు వస్తుండడంతో రైతులకు పలు రాకాల సలహాలు సుచనలు ఇవ్వడంలో క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడంలేదు. దౌల్తాబాద్ మండలంలోని నాలుగు వ్యవసాయ క్లస్టర్లు ఉన్నాయి. ఆయా గ్రామల రైతు వేదిక కార్యాయలు ఉన్నప్పటికీ ఉపయోగంలోకి రావడంలేదు ఏప్పు డు చూడు వాటికి తాళాలు వేసి ఉంచుతున్నారు. మండలంలో నాలుగు క్లస్టర్లు ఏర్పా టు చేయడంతో ఒక్కోక్క క్లస్టర్‌కు ఏఈవోను నియమించారు. వ్యవసాయాధికారి వీటిపై ఎపప్పటికప్పుడు రైతుల సమాచారం తీసుకొని జిల్లా అధికారులకు అప్పగించాలి. కానీ ఆయన సెలవులో వెళ్లడంతో ఏఈవోలకు పెద్ద తలనొప్పిగా మారింది. అకాల వర్షలకు పంట నష్టం వివరాలు నమోదు చేయాలి. మరో పక్క పంటల వివరాలు నమోదు చేయాలి. వీటితో పాటు వివిధ పనులు చేయాల్సి ఉంటుంది. అటు వ్యవసాధికారి లేకపోవడం.. ఇటూ ఏఈవోలు సమయపాలన పాటించకపోవడంతో రైతులు వ్యవసాయ సమచారం లేకపోవడంతో ఫర్టిలైజర్ వ్యాపారులు రైతుల వద్ద అందినకాడికి దండుకుంటున్నారు. రైతుల ఇబ్బందుల దృష్టిలో ఉంచుకొని జిల్లా అధికారులు వెంటనే స్పందించి దౌల్తాబాద్ మండలానికి ఇన్‌చార్జి వ్యవసాధికారిని నియమించి తమ కష్టాలు తీర్చాలని మండల రైతులు కోరుతున్నారు. కాగా ఈ విషయంపై దుబ్బాక వ్యవసాయ శాఖ ఏడీఏ మల్లయ్యను వివరణ కోరగా, దౌల్తాబాద్ ఏవో సెలవులో ఉన్నాడని ఇన్‌చార్జి ఏవోను త్వరలోనే నియమించి ఫర్టిలైజర్ దుకాణలను తనిఖీ చేస్తామని పేర్కొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే పుట్టిన రోజు వేడుకలు



మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

బెజ్జంకి, మే 15 : బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పుట్టిన రోజు వేడుకలను నాయకులు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి, నాయకులు లింగాల లక్ష్మణ్, తిరుపతి, శ్రీనివాస్‌గుప్తా, రాజయ్య, మహేందర్ రెడ్డి, సంజీవరెడ్డి, మల్లేశం, ఐలయ్య, నరేశ్, రాజు, మోహన్, స్వామి, బాలనర్సు, శేఖర్ బాబు, పరుశరాములు, సుదర్శన్, శ్రీనివాస్, తిరుపతి, రవి, సుదర్శన్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత

చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

నంగునూరు, మే 15 : ప్రతి కార్యకర్త కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని మాజీమంత్రి హరీశ్‌రావు అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నంగునూర్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఎల్లంకి వెంకట్‌రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రమద బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెంకట్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, రూ. 2 లక్షల ఇన్సురెన్సు మంజురైనట్లు తెలిపారు. వెంకట్‌రెడ్డి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు.

గౌడ సంఘం అభివృద్ధికి సహకరించాలి

చేర్యాలలో సీఐని సన్మానిస్తున్న గౌడ సంఘం అధ్యక్షుడు పచ్చిమడ్ల సిద్ధిరాములు

చేర్యాల, మే 15 : సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని చేర్యాల ఎక్సైజ్ నూతన సీఐ నర్సింహులను గౌడ సంఘం అధ్యక్షుడు పచ్చిమడ్ల సిద్ధిరాములు కోరారు. చేర్యాల ఎక్సైజ్ సీఐగా బాధ్యతలు చేపట్టిన సీఐని పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు పచ్చిమడ్ల సిద్ధి రాములు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. గౌడ సంఘం కార్యదర్శి గుడాల ఐలయ్య, కోశాధికారి కూరెళ్ల యాదగిరి, మెంబర్లు కిక్క ర్ల సత్యనారాయణ, బండి సుదర్శన్, పచ్చిమడ్ల వెంకటయ్య, ఆకుల శివయ్య, పొతుగంటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణోత్సవాలకు సర్వం సిద్ధం

కరపత్రికను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

సిద్దిపేట టౌన్,మే 15 : సిద్దిపేట మోహినీపుర వేంకటేశ్వర ఆలయ స్వర్ణోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామని ఆలయ కార్యనిర్వణాధికారి విశ్వనాథ్‌శర్మ, ఆలయ అనువంశిక వ్యవస్థాపక చైర్మన్ రమేశ్‌విష్ణు, అర్చకులు శేషాచార్యులు, కృష్ణమాచార్యులు, దాస శ్రీనివాస్ తెలిపారు. సిద్దిపేట శ్రీనివాస్ ద్వాన మందిరంలో గురువారం ఉత్సవ పత్రికను ఆలయ కార్యవర్గం సభ్యులు, దాతలతో కలిసి ఆవిష్కరించారు. 17 నుంచి 23 తేదీ వరకు ప్రతి రోజు దేవాలయంలో ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో అమరేశ్, విష్ణు, సురేశ్ విష్ణు, నగేశ్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన

మడదలో మహిళా రక్షణ చట్టాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

హుస్నాబాద్‌రూరల్, మే 15 : మండలంలోని మడద గ్రామంలో గురువారం మహిళా రక్షణ చట్టాలు, సైబర్ నేరాలపై హుస్నాబాద్ పోలీసులు ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి కూలీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీటీమ్ బృందం సభ్యులు ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, ఫోక్సో చట్టం, షీటీమ్స్ వాటి పనితీరు, మానవ అక్రమ రవాణా తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. స్కూల్‌కు వెళ్లే విద్యార్థుల ప్రవర్తనను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడూ గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మణెమ్మ, షీటీమ్ సభ్యులు సదయ్య, స్వప్న, ప్రశాంతి, కృష్ణ తదితరులు ఉన్నారు.

కంటి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కొమురవెల్లి, మే 15 : మండల కేంద్రంలో ఈ నెల 18న బీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి శిబిరాన్ని నిర్వహించనున్నారు. కొమురవెల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించే రెండో విడుత కంటి చికిత్స శిబిరాన్ని మండలంలోని పేద, మ ధ్యతరగతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి గురువారం తెలిపారు.కొమురవెల్లి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల ప్రజలు ఈ కంటి చికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

హాస్టల్ ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ దీక్ష

కొమురవెల్లిలో దీక్షలో కూర్చున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కొమురవెల్లి, మే 15 : కొమురవెల్లి మండల కేంద్రంలో సంక్షేమ హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రజనీకాంత్ డిమాండ్ చేశారు. గురువారం కొమురవెల్లి మండల కేంద్రంలో ఎస్సీ, బీసీ సంక్షేమ హాస్టలను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ కొమురవెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రజనీకాంత్ హాజరై మాట్లాడుతూ 2016లో ఏర్పాటైన కొమురవెల్లి మండలంలో ఇప్పటి వరకు విద్యా సంస్థలు ఏర్పాటు చేయకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టళ్లు లేక పోవడంతో కొమురవెల్లి మండలం విద్యారంగంలో వెనకబడిందన్నారు. ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల రంజిత్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు తాడూరి భరత్ కుమార్, కొమురవెల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు తాడూరి విక్రమ్, కర్రల లెనిన్‌రాజు, సంతు, ప్రణీత్, భరత్, రాకేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మద్దూరు(ధూళిమిట్ట), మే 15 : నేడు ధూళిమిట్ట 33 కేవీ ఫీడర్‌తో పాటు బైరాన్‌పల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఉదయం 8 గంటల నుంచి 12 వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ రాజు గురువారం తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

హుస్నాబాద్ నుంచి యాదగిరిగుట్టకు ఆర్టీసీ బస్సు

ఆర్టీసీ బస్సును ప్రారంభిస్తున్న నాయకులు

హుస్నాబాద్‌టౌన్, మే 15: హుస్నాబాద్ బస్ డిపోను అందరి సహకారంతో లాభాల బాటలో తీసుకువద్దామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు. గురువారం హుస్నాబాద్ బస్టాండ్ నుంచి యాదగిరి గుట్టకు వెళ్లే ఆర్టీసీ బస్సును ఆయన ప్రారంభించారు. ప్రయాణికుల సౌకర్యానికి బస్సులు అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, డిపో మేనేజర్ వెంకన్న తదితరులు ఉన్నారు.

యువతి ఆత్మహత్య

మిరుదొడ్డి, మే 15 : అనారోగ్యంతో బాధపడుతూ యువతి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మిరుదొడ్డి మండలం ధర్మారంలో గురువారం చోటు చేసుకుంది. మిరుదొడ్డి హెడ్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రాజు, గౌరమ్మ